www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -213 బుధవారం16 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# దేశ భద్రతలో రాజకీయాలు తగవు

## రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు

దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం

రోణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం

సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




# దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది

ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

టెలికమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ




న్యూఢిల్లీ, అక్టోబర్ 15 ప్రజావినికిడి: నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు.

మిగతా 2లో.

## మహారాష్ట్ర, ఝార్ ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు

నవంబర్ 23న ఫలితాలు

మహారాష్ట్రలో ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు

అక్టోబర్ 22న నోటిఫికేషన్, 29 వరకు నామినేషన్ల స్వీకరణ




# కరెంటు కోతల కాంగ్రెస్ ప్రభుత్వం..

ఇప్పుడు వాతలు పెట్టేందుకు రెడీ అవుతోంది: కేటీఆర్

'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ సుదీర్ఘ పోస్టు

ఒక్క గ్యారెంటీ కరెక్టుగా అమలు చేసింది లేదంటూ విమర్శ

అసమర్థుల పాలనలో ఆఖరికి మిగిలేది కోతలూ వాతలేనన్న కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడ్డారు. కరెంటు కోతల కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు వాతలు పెట్టేందుకు రెడీ అవుతోందని చురకలంటించారు. విద్యుత్ సరఫరా కు గ్యారెంటీ లేదు కానీ విద్యుత్ షాకులు మాత్రం గ్యారెంటీ అని అన్నారు. పవర్ లోకి వచ్చి ఏడాది కాకముందే పవర్ చార్జీలు పెంచి జనం మీద భారం మోపడానికి సిద్ధమయ్యారంటూ దుయ్యబట్టారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ ఒక పోస్ట్ పెట్టారు. "కరెంటు కోతల కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాతలు పెట్టేందుకు రెడీ అవుతుంది. విద్యుత్ సరఫరాకు గ్యారెంటీ లేదు కానీ విద్యుత్ షాకులు మాత్రం గ్యారెంటీ. పవర్‌లోకి వచ్చి ఏడాది కాకముందే, పవర్ చార్జీలు పెంచి జనం మీద భారం మోపడానికి సిద్ధమయ్యారు. ఫ్రీ కరెంట్ అమలు అంతంత మాత్రమే. గృహజ్యోతి పథకం ఇంకా గ్రహణంలోనే ఉంది. జీరో బిల్లుల కోసం ఎదురు చూస్తుంటే గుండె గుభిల్లు మనేలా కొత్త బాదుడు షురూ చేస్తారా.

ఒక్క గ్యారెంటీ సక్కగా అమలు చేసింది లేదు. 420 హామీలకు అతీ గతీ లేదు. మరి ఖజానా ఖాళీ చేసి ఏం చేస్తున్నారు. 9 నెలల్లో ఎడాపెడా అప్పులు చేసి



తెచ్చిన రూ.77 వేల కోట్లు ఎటుబాయే? మళ్లీ ఈ నడ్డి విరిగే వడ్డనలు ఎందుకు? అసమర్థుల పాలనలో ఆఖరికి మిగిలేది కోతలూ వాతలే" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## గ్రూప్-1 మెయిన్స్‌కు లైన్ క్లియర్




ఈ నెల 21 నుంచి యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

నోటిఫికేషన్లపై పలువురు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

ప్రిలిమ్స్‌లోని 7 ప్రశ్నలకు ఫైనల్ 'కీ'లో సరైన సమాధానాలు లేవంటూ హైకోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు

# ఐఏఎస్ లకు చుక్కెదురు...

డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్

క్యాట్ ను ఆశ్రయించిన ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, సృజన

డీవోపీటీ ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ



హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:తాము ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది. గతంలో ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ... తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పై నలుగురు ఐఏఎస్ లు క్యాట్ లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు. ఈ పిటిషన్లపై క్యాట్ నేడు విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు.

మిగతా 2లో.

# మాట మార్చడం భారాసకు అలవాటే!

## 'రాడార్' అనుమతులపై 2017లోనే జీవో.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్:అక్టోబర్ 15 ప్రజావినికిడి: అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోమాట మాట్లాడటం భారాసకు అలవాటేనని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు.

దేశభద్రత, రక్షణ విషయంలో భారాస మొదటి నుంచి బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని.. కేవలం రాజకీయ అస్తిత్వం కోసం ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణశాఖకు సహకరించకపోగా పోరాటం చేస్తామంటూ కేసీఆర్, కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఈ వ్యాఖ్యలను సమాజం ఖండించాలన్నారు.

"పాకిస్థాన్‌పై భారత్ సర్జికల్ స్ట్రైక్స్, చైనా సైనికులతో ఘర్షణలపై భారాస నాయకులు బాధ్యతారహితంగా మాట్లాడారు. దేశభద్రతకు, రక్షణశాఖకు సంబంధించి మరో ప్రతిష్ఠాత్మకమైన రాడార్‌సెంటర్ ప్రాజెక్టు తెలంగాణకు రావడం మంచి పరిణామం. 2010లో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ హయాంలో ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదన రాగా తర్వాత అనేక



అనుమతులు వచ్చాయి. 2017 డిసెంబరు 12వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించి పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇస్తూ జీవో ఇచ్చింది.దామగుండం అటవీప్రాంతంలో 1,100 హెక్టార్ల భూమిని రాడార్‌సెంటర్ ఏర్పాటుకు ఇచ్చారు.,500 చెట్లను మాత్రం రీలొకేట్ చేస్తారు" అని కిషన్‌రెడ్డి వివరించారు.

# దేశ భద్రతలో రాజకీయాలు తగవు

హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:
పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్,



హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ' ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి: రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్‌ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజ్ ్ ÷ర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ÷ఉ÷ూఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.

## గ్రూప్-1 మెయిన్స్‌కు లైన్ క్లియర్

హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:
గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల రద్దుపై హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి బలమైన కారణం కనిపించడం లేదని, మెయిన్స్ పరీక్షలు నిర్వహించుకోవడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా, ప్రిలిమ్స్ పరీక్షల్లో ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని, ఎస్టి రిజర్వేషన్ చెల్లదని 10 మంది అభ్యర్థులు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను మంగళవారం విచారించిన ధర్మాసనం ఇప్పటికే కొన్ని పిటిషన్లను కొట్టివేసింది. తాజాగా మంగళవారం గత రెండు పిటిషన్లను కొట్టివేస్తూ ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్లు ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది. ఈ నెల 21 నుంచి మెయిన్స్ పరీక్షలు యథావిధిగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ తీర్పుతో ప్రిలిమ్స్ ఉత్తీర్ణులై మెయిన్స్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో ఆనందం నెలకొంది. ప్రిలిమ్స్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడంతో గ్రూప్-1 పరీక్షకు అడ్డంకి తొలగిపోయింది. మరో ఆరు రోజుల్లో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నెల 21 నుంచి గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు టిజిపిఎస్‌సి ఏర్పాట్లు చేసింది. 31,382 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు.

**అందుబాటులోకి హాల్ టికెట్లు**

మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్‌ఎండిఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టం చేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది

## ఐఏఎస్ లకు చుక్కెదురు..

(మొదటి పేజి తరువాయి)

ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్ ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు. డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ, ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు.
ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు. ఈ వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని సూటిగా ప్రశ్నించింది. డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదని నిలదీసింది. ఎందుకు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## మహారాష్ట్ర, ఝార్ ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు

### నవంబర్ 23న ఫలితాలు

హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:
మహారాష్ట్ర, ఝార్‌ఖండ్ రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార?ండ్‌లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న, ఝార?ండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు తెలిపారు.




మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్
అక్టోబర్ 22న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్
అక్టోబర్ 29 వరకు నామినేషన్ల స్వీకరణ
నవంబర్ 4 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు
నవంబర్ 20న పోలింగ్
నవంబర్ 23న ఓట్ల లెక్కింపు

ఝార్‌ఖండ్ ఎన్నికల షెడ్యూల్
అక్టోబర్ 18న మొదటి దశ, అక్టోబర్ 22న రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్
అక్టోబర్ 25 వరకు మొదటి దశ, అక్టోబర్ 29 వరకు రెండో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ
అక్టోబర్ 30 వరకు మొదటి దశ, నవంబర్ 1 వరకు రెండో దశ నామినేషన్ల ఉపసంహరణకు గడువునవంబర్ 13న మొదటి దశ, నవంబర్ 20న రెండో దశ పోలింగ్
నవంబర్ 23న ఓట్ల లెక్కింపుమహారాష్ట్రలో 288 నియోజకవర్గాలు ఉన్నాయి. 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షలమంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.
ఝార?ండ్‌లో 81 నియోజకవర్గాలు ఉండగా, 2.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 11.84 లక్షల మంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## ఉచితాలపై సుప్రీంకోర్టులో విచారణ... కేంద్రం, ఎన్నికల కమిషన్‌లకు నోటీసులు

హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:
ఎన్నికల సమయంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా పార్టీలన్నీ వరుసగా ఉచిత హామీలు గుప్పించడం సర్వసాధారణం అయిపోయింది. ఇదే విషయమై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. విచారణ అనంతరం కోర్టు... ఎన్నికల కమిషన్‌తో పాటు కేంద్రానికి నోటీసులు ఇచ్చింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలని కోరుతూ బెంగళూరుకు చెందిన న్యాయవాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు ఉచితాలు ఇస్తామని హామీ ఇవ్వకుండా నిరోధించాల్సిందిగా పోల్ ప్యానెల్‌ను ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉచితాల వల్ల ప్రభుత్వానికి అధిక భారంగా పరిణమిస్తుందని తెలిపారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. అనంతరం కేంద్రంతో పాటు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులను కూడా ఈ పిటిషన్‌తో కలిపి విచారించాలని న్యాయస్థానం నిర్ణయించింది.
ఇక ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత వాగ్దానాలు ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఉచిత హామీలు ఎన్నికల ప్రక్రియను కూడా దెబ్బతీస్తున్నాయని తెలిపారు.

## దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది

**(మొదటి పేజి తరువాయి)** డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్‌ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం16 అక్టోబర్ 2024

# రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ గుంటి లక్ష్మణ్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు దసరా పండుగను పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిర్వహించిన జమ్మి పూజా కార్యక్రమంలో పాల్గొని అక్కడ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన రావణ దహణ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది.ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ గుంటి లక్ష్మణ్, గుంటి జగన్,గుంటి శంకర్ అడాలరమేష్,అడాల యాదయ్య,గుంటి ప్రవీణ్,గుండె కిరణ్, అర్చకులు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ ను కలిసిన విహెచ్..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ పీసీసీ అధ్యక్షులు,మాజీ ఎంపీవి.హనుమంత రావు.ఈ సందర్భంగా అంబర్ పేట బతుకమ్మ కుంటభూ వ్యవహారంపై చర్చించారు.ఆయన వెంట మాజీ కార్పొరేటర్ పి.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముజీబ్ ఆధ్వర్యంలో అన్నదానం..



ప్రజావినికిడి, (నాంపల్లి): అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీయూస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్. యుమ్.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో మేహిది నవాబుజంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 500 నిరుపేద రోగి సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కే.ఆర్.రాజ్ కుమార్,కేంద్ర సంఘ సభ్యుడు బోలిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుర్రాడి శ్రీనివాస్,సభ్యులు వైధిక్ శాస్త్ర, ఈ.ఎన్.టీ.రాజు, క్లాస్-ఐవి సభ్యులు ఖాదర్ బిన్ హస్సన్, ముహమ్మద్ అతీక్, మిత్రులు జమాల్, ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణ రెడ్డి,ఏపీఆర్ఓ ముహమ్మద్ వహీద్,ముస్తఫా షరీఫ్,హబీబ్ చావుష్, ఆసుపత్రి సభ్యులు శివ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ముజీబ్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే రోగుల సహాయకులకు అన్నదానం చేయడం, దేవుడు ఇచ్చిన గొప్ప వరమన్నారు.తాను బతికినంత కాలం ఈ కార్యక్రమం ముందుకు కొనసాగుతుందని తెలిపారు.

# ఎమ్మెల్యేటి.ప్రకాష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

## శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మల్చలం లింగమయ్య, చౌదర్ గూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు





ప్రజావినికిడి (శంషాబాద్):అక్టోబర్ 15,విజయదశమి పండుగ సందర్భంగా శంషాబాద్ మండల కార్యదర్శి మల్చలం లింగమయ్య తన మిత్ర బృందంతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.శంషాబాద్ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ ను వారి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కశాలువాతో సన్మానించి,పూల గుచ్చం అందజేస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలి

## : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.. అనంతుల సురేందర్ రెడ్డి..

### వెలువర్తి గ్రామంలో ఘనంగా బతుకమ్మ, దసరా ఉత్సవాలు...

ప్రజావినికిడి,(భువనగిరి):
ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో కలిసి మెలిసి జీవించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి,యాద్రాది జిల్లా,వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో బతుకమ్మ, దసరా ఉత్సవాలు ముగింపు ఉత్సవాల్లో అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పండుగ అని సూచించారు. తెలంగాణ సంస్కృతి. సాంప్రదాయలకు నిలయం బతుకమ్మ పండుగ అని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పాడిపంటలతో,సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని కోరారు.పండుగలను కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ,దసరా వేడుకలు ఘనంగా నిర్వహించిన గ్రామంలో యూత్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఇతర సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్నేహపురికాలనీ అధ్యక్షులు అనంతుల సురేందర్ రెడ్డి,పాండు రంగారెడ్డి,ఎంపీటీసీ వెంకట్ పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వెలువర్తి గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి,యూత్ సభ్యులు భీమగాని మధు,గంజి అశోక్,సీత శ్రీను,రవ్వ బాలరాజు, నానమల వినోద్, చిన్నం మణి,రవ్వ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకుట్టుకున్నాయి.



దసరా ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి,వేదిక పైన అనంతల సురేందర్ రెడ్డి..

# ఇంటింటా ఇంకుడు గుంతలు ఎంతైనా అవసరం

## :కార్పొరేటర్ అరుణ..





ప్రజావినికిడి,(నాగోల్):
సీవారేజ్ పైపులైన్ వ్యర్థాల తొలగింపు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం లో భాగంగా సీవారేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మంగళవారం రోజు నాగోల్ డివిజన్ పలు కాలనీలలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి ఎం.డిఅశోక్ రెడ్డి తో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి గారితో పర్యటించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజానికి మెరుగైన నీటి సంరక్షణ అలాగే పారిశుధ్యాన్ని నిర్ధారిస్తూ నీటి కొరత అలాగే మురుగు పొంగిపొర్లుతున్న సవాళ్లకు శాశ్వత పరిష్కారాలను అందించడం ఈ చొరవ లక్ష్యం.అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి ఎం.డి అశోక్ రెడ్డి,డైరెక్టర్ స్వామి,సిజిఎం నాగేశ్వర్,జి.ఎం శ్రీనివాస్ రెడ్డి,డిజీఎం మాధవి,మేనేజర్ అర్చన సేవరైజ్ సూపర్వైజర్ రమేష్ సేవారేజ్ స్టాఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతరానికి స్ఫూర్తి ప్రధాత ఏపీజే అబ్దుల్ కలాం..

## బలమైన అనుశక్తి దేశం చేయడంలో మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం పాత్ర చాలా గొప్పది..

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాడంబరుడు,క్షిపణి పితామహుడు,భారత మాజీ ప్రథమ పౌరుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణం వివేకానంద డిగ్రీ కళాశాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేకానంద విద్యాసంస్థల కరస్పండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆ దార్శనికుడికి ఘనంగా నివాళులు అర్పించారు.వారితో పాటు వివేకానంద కళాశాలలో డైరెక్టర్ విజయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, సాధారణ కుటుంబంలో పుట్టి అత్యుతన్న పదవిని అలంకరించినా నిరాడంబరంగానే జీవితం గడిపారని అన్నారు.మనం ఉన్నత చదువులు చదువుకోవడానికి,ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పేదరికం అడ్డు రాదని చెప్పడానికి ఉదాహరణ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. విద్యార్థులపై, యువతపై కలాంకు అపారమైన నమ్మకం ఉండేదని,ఆ మహనీయుడ్ని స్ఫూర్తి గా తీసుకుని నేటి యువతరం ఆ నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు. భారతదేశాన్ని బలమైన అనుశక్తి దేశంగా తీర్చిదిద్దడంలో మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రో కబడ్డీ క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ చేయూత..





ప్రజావినికిడి,(నాగోల్):
అండర్ 14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అలాగే షూస్ నీ ఏసిపి నరేష్ రెడ్డితో కలిసి టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలని ఆయన అన్నారు.
చదువుతో పాటు క్రీడల్లో రాణించి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలి అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాకారులకుఅన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయి కి ఎంపిక కావడం అభినందనీయం అని ఆయన అన్నారు.అనంతరం క్రీడాకారులను ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కోచ్ శంకర్, మమత,వెంకటేష్,రవి కుమార్ జయప్రద,మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

# సాటి మనిషిని ఆదుకోవడంలో ఎంతో సంతోషం..

## మానవతా దృక్పథం చాటిన:మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్..







ప్రజావినికిడి,(ఇబ్రహీంపట్నం): ,ఇబ్రహీంపట్నం మండలం రంగారెడ్డి జిల్లాదండుమైలారం గ్రామ వాసి ఉదయ్ స్నేహితుడు అయినటువంటి ఒంటెద్దు నర్సింగ్ యొక్కఅమ్మానాన్న (లక్ష్మమ్మ- లక్ష్మయ్య ) వాళ్ళు అబ్దుల్లాపూర్ మెట్టు దగ్గర సంతకు పోయి చిరు వ్యాపారం కూరగాయలు అమ్మి వస్తుండా గా 08.08.2024 రోజున ఒక అబ్బాయి ఎదురుగా వచ్చి తన అమ్మానాన్నలకు ఘోరమైన యాక్సిడెంట్ చేసాడు. వారికి గత నెల రోజులుగా తీవ్ర స్థాయిలో ఆక్సిడెంట్ జరగడం కారణంగా వాళ్ల నాన్న బెడ్ పైనుంచి పైకి లేవలేక పోతున్నారు.కాళ్లు చేతులు పనిచేయకపోవడం వారికి ఫిజియోథెరపీ అవసరమని తెలిసి వనస్థలిపురం హాస్పిటల్ లో చేర్పించారు వేలు దాటి లక్షలకు ఖర్చు అవుతున్నది. ఇకపోతే వాళ్ళ ఆర్థిక పరిస్థితి చూస్తే వారి యొక్క ఫైనాన్స్ ఇబ్బంది వల్ల ఇల్లు లేక దీన పరిస్థితిలో ఉన్నారు.వాళ్ళ అబ్బాయి నర్సింగ్ చేసే పనికి వచ్చే డబ్బులు వాళ్ళ కుటుంబ పోషణకు సరిపోతుంది ఒక మధ్యతరగతి కుటుంబానికి సుమారు ఇలాంటి చికిత్సకు ప్రతి నెలకు 30 వేల దాకా ఖర్చు అవుతుంది అతని నెలవారీ జీతం కూడా సరిపోవడం లేదు ఇక మన రావణమని మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్ వెంటనే స్పందించి ఇంటి వద్దకు రాత్రి వేళా అయినా మనం వెళ్దాం పదిన్నరకు వారిని పరామర్శించి నేనున్నానని ధైర్యం చెప్పి వెంటనే వారికి తెలిసిన సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి ఫోన్ చేసి ఈ యొక్క రిపోర్టులను చెప్పి పరిస్థితిని వారి వివరించగానే రేపు 14.10.2024 రోజున సాయంత్రం నాలుగు గంటలకు అపార్మెంట్ ని ఇచ్చారు ఇది తనను(లక్ష్మయ్య )కేర్ తీసుకోవాలని డాక్టర్ కు తెలియజేశారు.

అక్కడి కూడా తీసుకొని వెళ్తాను తీసుకు వెళ్తానని గుండె ధైర్యాన్ని ఇచ్చారు. చికిత్స నిమిత్తం అక్షరాల50 వేల రూపాయలను వెనువెంటనే ఆర్థిక సాయం చేశారు ఇంకను చికిత్స నిమిత్తం రెండు లక్షల వరకు కూడా నేను భరిస్తాను అతను లేచి తిరగాలి మీరు భయపడొద్దు అని కల్పించారు.

ఇంత చెప్తున్నారా ఎందుకు ఇంత ఆయనకు అని మీరు అనుకోవచ్చు ఇలాంటి కుల మత వర్గ భేదాలు చూడని మానవ దృక్పథం గల వ్యక్తి సినిమాల్లో చూపించినట్టు నిజ జీవితంలో ఉంటారా ఊరికి ఏదైనా చేయాలని వ్యక్తి మన దండుమైలారం గ్రామంలో ఉండడం చాలా సంతోషకరం. మా అందరి తరపున మా స్నేహితులు వారి కుటుంబ(నర్సింగ్ )సభ్యుల తరపున జంగన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు,వేల ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

మన కొన్ని రోజుల ముందు రతన్ టాటా వారి గురుంచి చాలా మంది వాట్సాప్ స్టేటస్,మెసేజ్ రూపంలో గాని ఫార్వర్డ్ చేసారు ఆయన్ను స్ఫూర్తి గా తీసుకొని మన వంతు మానవ దృక్పతంతో సహాయం చేయగలరు.తప్పుగా భావించ వద్దు.. అనివేడుకున్నారు.

**ఎవరైనా మానవత్వంతో సాటివారికి సహాయం చేయాలనుకున్నవారు ఈ నెంబర్ కు Phone pay or google pay గాని చేయగలరు.**
**ఫోన్ :9912709089**
**Name : onteddu Narsing**

# వనస్థలిపురం సిఐ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాపోలు లింగస్వామి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సిఐ గా శ్రీనివాస్ నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా,దసరా పండుగను పురస్కరించుకొని ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ,సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి కుమ్మర మంగళవారం వనస్థలిపురం లోని ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్ట్ గా,ఆర్ టి ఐ కార్యకర్తగా సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం సంస్థ చేస్తున్న సేవలను వివరించి పరిచయం చేసుకోవడం జరిగింది. అనంతరం శాలువా కప్పి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# శంషాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసిన అనేగౌని శ్రీధర్ గౌడ్




ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 15,శంషాబాద్ మండల పెద్దషాపూర్ పోలీస్ స్టేటస్ లో శంషాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కట్టా నరేందర్ రెడ్డిని,సబ్ ఇన్స్పెక్టర్ లు భాస్కర, నర్సింగ్ రావుని మంగళవారం పెద్ద షాపూర్ పోలీస్ స్టేషన్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన అనేగౌని శ్రీధర్ గౌడ్ అనంతరం సి.ఐ నరేందర్ రెడ్డి తో పెద్ద గోల్కొండ గ్రామ పరిదిలోని ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ వద్ద తరుచు ప్రమాదలు ఎక్కవగా జరుగుతున్నాయి అని అనేగౌని శ్రీధర్ గౌడ్ సి.ఐ నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ స్పందిస్తూ ప్రమాదల నివారణకు ప్రతేక చోరువ తీసుకుంటాము అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి భోజి రెడ్డి,అనేగౌని శ్రీకాంత్ గౌడ్, చర్లబాయి చిరంజీవి, సి.శ్రీనివాస్, కే.దేవేందర్,మధు ముదిరాజ్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాలకు పరిశీలకులుగా భట్టి, ఉత్తమ్, సీతక్క



న్యూఢిల్లీ,అక్టోబర్ 15 ప్రజావినికిడి: మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేసింది. జార్ఖండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. ఇక మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు బాధ్యతలు అప్పగించారు.

# తెలుగు రాష్ట్రాలకు శుభవార్త చెప్పిన కేంద్రం



న్యూఢిల్లీ,అక్టోబర్ 15 ప్రజావినికిడి: తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెండు రాష్ట్రాల్లో రోడ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 498 కోట్లు కేటాయించగా తెలంగాణకు రూ. 516 కోట్ల నిధులను విడుదల చేసింది. ఎపిలో 200.06 కిలోమీటర్ల పొడవైన 13 రాష్ట్ర రహదారులకు కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి నుంచి ఈ నిధులను కేటాయించింది. గుంటూరు టు- నల్లపాడు రైల్వే మార్గంలో శంకర్ విలాస్ ఆర్‌ఓబిని నాలుగు వరుసల నిర్మాణానికి సంబంధించి రూ.98 కోట్లను కేటాయించగా తెలంగాణలో ఎన్‌హెచ్ 565లోని నకిరేకల్ –టు నాగార్జున సాగర్‌ల మధ్య 14 కిలోమీటర్ల పొడవు, నాలుగు –లేన్‌ల బైపాస్ నిర్మాణానికి రూ.516 కోట్లను కేంద్రం మంజూరు చేసింది.నకిరేకల్ –టు నాగార్జున సాగర్‌ల మధ్య బైపాస్ రోడ్డు నిర్మాణంతో నల్గొండ టౌన్‌కు ట్రాఫిక్ తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో మరోవైపు నకిరేకల్ –టు నాగార్జున సాగర్ మధ్య కనెక్టివిటీ పెరగనుంది. ఇక, ఆంధ్రప్రదేశ్ టు– తెలంగాణల మధ్య ఈ జాతీయ రహదారి కీలకంగా మారనుంది. తెలంగాణలోని నకిరేకల్ వద్ద ఎన్‌హెచ్ 65తో జంక్షన్ నుంచి ప్రారంభమై నల్గొండ, మాచర్ల, ఎర్రగొండపాలెం కనిగిరి పట్టణాల మీదుగా ఈ రహదారి వెళుతుంది. ఈ రహదారి అభివృద్ధితో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత మెరుగైన రవాణావ్యవస్థను అందుబాటులోకి రానుంది. మరోవైపు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, గోవాతో సహా పలు రాష్ట్రాల్లో పలు ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు.

# పది రోజుల క్రితం గాయాలతో బయటపడినా.. బాలుడిని వెంటాడిన మృత్యువు

### తమ్ముడిని బస్సెక్కించి వస్తుండగా ఢీకొట్టిన కారు



గరిడేపల్లి, అక్టోబర్ 15 ప్రజావినికిడి: ఆ బాలుడిని మృత్యువు వెంటాడింది. పది రోజుల క్రితం స్వల్ప గాయాలతో బయటపడినా మంగళవారం కారు రూపంలో కబలించింది.

దసరా వేడుకల్లో తోటి స్నేహితులు, బంధువుల పిల్లలతో అప్పటివరకు సరదాగా ఆడుకున్నాడు. తమ్ముడితో కలిసి ఉత్సవాలలో ఆనందంగా గడిపాడు. సెలవులు ముగియడంతో తమ్ముడ్ని పాఠశాలకు పంపే క్రమంలో ప్రమాదంలో మరణించాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రాయినిగూడెం గ్రామానికి చెందిన బెక్కం అశోక్, సుష్మలకు శ్రీరాం(11), సాయిరాం కుమారులు. ఇద్దరూ హుజూర్‌నగర్‌లోని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. బస్సులో వెళ్లి వస్తుంటారు. దసరా సెలవులకు ముందు రోజు హుజూర్‌నగర్ నుంచి తండ్రితో ద్విచక్రవాహనంపై వస్తున్న శ్రీరాం పుస్తకాల బ్యాగు జారిపోతుందని పట్టుకోబోయి కింద పడిపోయాడు. అప్పుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

అనంతరం సెలవులు రావడంతో ఇంటి వద్దే ఉంటూ పండగ జరుపుకొన్నారు. గాయాలు పూర్తిగా తగ్గక పోవడంతో తాను బడికి వెళ్లలేక మంగళవారం ఉదయం తమ్ముడు సాయిరాంను పాఠశాలకు పంపించడానికి అమ్మమ్మ వెంకటలక్ష్మితో కలిసి స్కూల్ బస్సు దగ్గరకు వెళ్లాడు. బస్సు ఎక్కించి అందులోని తన స్నేహితులను పలకరించి వెనుతిరిగి వస్తున్నాడు. రోడ్డు దాటుతుండగా గరిడేపల్లి వైపు నుంచి హుజూర్‌నగర్ వెళ్తున్న కారు వేగంగా శ్రీరాంను ఢీకొట్టింది. దీంతో శ్రీరాం తలకు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే హుజూర్‌నగర్‌కు అక్కడి నుంచి కోదాడకు, పరిస్థితి విషమించడంతో ఖమ్మం తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. తండ్రి అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.

# అర్ధరాత్రి ఆటో ఎక్కిన యువతిపై అత్యాచారం

### ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:తనపై ఆటో డ్రైవర్ మరొకరు కలిసి అత్యాచారం చేశారని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో యువతి పేర్కొంది. అత్యాచారం చేసిన అనంతరం ఆటో డ్రైవర్‌తో పాటు అతడి స్నేహితుడు పారిపోయినట్లు తెలిపింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అయిన ఓ యువతి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. కానీ అదే ఆమె జీవితాన్ని నాశనం చేస్తుందని ఆయువతి ఊహించి ఉండదు. ఆర్సీపురం నుంచి గచ్చిబౌలి వెళ్లేందుకు యువతి ఆటో ఎక్కింది. అయితే యువతిపై కన్నేసిన ఆ ఆటో డ్రైవర్ ఆమెను నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అతడితో పాటు ఇంకో వ్యక్తి కూడా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చీకటి ప్రదేశానికి తీసుకువెళ్లి ఆటలో ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. మసీద్ బండ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆపై ఆ ఇద్దరు యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ గటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి.. క్యాబినెట్ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చ!

**గురువారం హస్తినలో సీడబ్ల్యూసీ సమావేశం**

**క్యాబినెట్ విస్తరణపై చర్చించి గ్రీన్ సిగ్నల్‌తో వచ్చే అవకాశం**

**రేపటి సమావేశంపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావహులు**



హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు (బుధవారం) మరోమారు ఢిల్లీకి వెళ్లనున్నారు. చాలాకాలంగా వాయిదా పడుతున్న రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ విషయాన్ని ఈసారి తేల్చుకునే వస్తారని సమాచారం. దీంతోపాటు రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలను హైకమాండ్‌తో చర్చిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.ఈసారి సీఎం పర్యటనలో క్యాబినెట్ విస్తరణ అంశం కొలిక్కి వస్తుందని భావిస్తున్న ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు అవుతోంది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ జరగలేదు. ఇదే విషయమై అధిష్ఠానంతో చర్చించేందుకు రేవంత్‌రెడ్డి పలుమార్లు హస్తినకు వెళ్లినా పని కాలేదు.ఇటీవల జరిగిన హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు ముందే క్యాబినెట్‌ను విస్తరించాలని అనుకున్నారు. అయితే, హైకమాండ్ పెద్దలు ఆ ఎన్నికలపై దృష్టి పెట్టడంతో క్యాబినెట్ విస్తరణ వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రేపు జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొంటున్న రేవంత్‌రెడ్డి.. అనంతరం పార్టీ పెద్దలతో సమావేశమై క్యాబినెట్ విస్తరణ అంశంపై చర్చించి జాబితాతో తిరిగి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నేటి నుంచే కొత్త మద్యం పాలసీ




## ఎపిలో మద్యం పాలసీ ఖరారు : డిజిటల్ పేమెంట్లకు అనుమతి

అమరావతిఅక్టోబర్ 15 ప్రజావినికిడి:
ఏపీలో నూతన మద్యం పాలసీ తేదీ ఖరారైంది. ఈనెల 16 నుంచి అంటే గురువారం నుంచే రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది. ప్రతి మద్యం దుకాణంలోనూ డిజిటల్ పేమెంట్స్ జరిగేలా నిర్ణయం తీసుకుంది సర్కార్. గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా.. కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగాయి. జూన్ నుంచి ప్రతినెలా 9 శాతం పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని అవలంభించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై రాష్ట్ర వ్యప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయనుంది ప్రభుత్వం. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ ప్రక్రియ విజయవంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు గాను 89882 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీలోని 3,396 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించగా.. రికార్డుస్థాయిలో 89,882 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఒక్కో షాపునకు సగటున 25 మంది దరఖాస్తు చేశారని మంత్రి కొల్లు వెల్లడించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.1,798 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. సోమవారం లాటరీ నిర్వహించి మద్యం షాపులు కేటాయించినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఈనెల 16 నుంచి నూతన మద్యం పాలసీ ద్వారా విక్రయాలు జరగనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ, మద్యం షాపుల కేటాయింపు సజావుగా జరిగింది. ఇకపై ఏపీలో మద్యం విక్రయాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే లిక్కర్ అమ్మకాలు జరుగుతాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. కొత్త బ్రాండ్స్‌ను టెండర్ కమిటీ ద్వారా ఫైనల్ చేసి తీసుకుంటాం. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. వైసీపీ హయాంలో ఇసుక, మద్యం విచ్చలవిడిగా అమ్మి జగన్ సొమ్ము చేసుకున్నారు. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నిబంధనలు పాటించకుండా ఇసుక తవ్వకాలు చేయడం వల్ల అనేక కేసులు నమోదు అయ్యాయి. అసలు జగన్ సర్కార్‌లో ఎంత ఇసుక తీశారో, ఎంత మేర విక్రయాలు జరిగాయో లెక్కలే లేవు. వైసీపీ చేసిన ఇలాంటి పనుల వల్ల ప్రజలపై భారం పడింది. తాజాగా ఏపీలో108 ఇసుక రీచ్‌లు గుర్తించాం. ఈనెల 16న 40 రీచ్‌లను ఓపెన్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాం. రాబోయే రెండు నెలల్లోపే ఉచిత ఇసుక అందుబాటులోకి వస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# వైసీపీ కీలక నేత సజ్జలపై లుక్ అవుట్ నోటీస్..

- ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డగింత!
- ముంబై నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసు
- నిందితులుగా సజ్జల, అవినాశ్, తలశిల తదితరులు
- నిందితులపై పోలీసుల లుక్ అవుట్ నోటీసులు



అమరావతి అక్టోబర్ 15 ప్రజావినికిడి:
బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుక్ అవుట్ నోటీసు జారీ అయింది. దీంతో ఆయనను ఢిల్లీ విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. తనను అడ్డుకోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. తాను ఇప్పుడే విదేశాల నుంచి వచ్చానని వారికి వివరించారు. దీంతో ఆయనను ఏపీకి వెళ్లేందుకు అధికారులు అనుమతించినట్టు సమాచారం.అయితే, అప్పటికే హైదరాబాద్ వెళ్లే విమానం టేకాఫ్ కావడంతో మరో విమానం కోసం వేచి చూడాల్సి వచ్చింది. జెత్వానీ కేసులో సజ్జలతోపాటు వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురాంపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసినట్టు తెలిసింది. కాగా, టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అవినాశ్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి కూడా నిందితులుగా ఉన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలపై దిశా నిర్దేశం



## 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బాబు సమావేశం
## మద్యం, ఇసుక వ్యవహారాల్లో తలదూర్చకుండా కట్టడి

అమరావతిఅక్టోబర్ 15 ప్రజావినికిడి:తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈనెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న సీఎం.. పార్టీ బలోపేతం, సభ్యత్వం, ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటీ అవుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్న ట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు... దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమక్రమం పెరిగింది. మరోవైపు కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తలదూర్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇదివరకే హెచ్చరించారు. ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులను ఏర్పాటు చేస్తోంది. వాటికి ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. వారిని నియంత్రించడానికి, ఒత్తిడి తేవడానికి ఏ ఎమ్మెల్యే ప్రయత్నించినా ఊరుకొనేది లేదు. వ్యాపారాలు చేసుకొనే హక్కు అందరికీ ఉంది. ఎవరూ అడ్డుకోవద్దు. రాజకీయ పరిపాలన అంటే ప్రతిదానిలో తలదూర్చడం కాదు. ప్రజలకు మంచిచేసే పాలన. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేయవద్దని ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# డిఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

## హాజరు కావాలంటూ అభ్యర్థులకు సమాచారం




హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:
డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు మంగళవారం ఉదయం విద్యాశాఖ ప్రకటించినప్పటిక ఈసాంకేతిక సమస్య పరిష్కారం కావడంతో వెంటనే మళ్లీ కౌన్సిలింగ్ ప్రారంభించింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. డీఎస్సీ కౌన్సెలింగ్‌ను మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక సమస్యలను అధికారులు పరిష్కరించారు. దీంతో కౌన్సెలింగ్‌కు వచ్చి వెనుదిరిగిన వారికి ఆయా జిల్లాల డీఈవోలు కౌన్సెలింగ్‌కు రావాలని మళ్లీ సమాచారం ఇచ్చారు.డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అయితే సాంకేతిక కారణాలతో కౌన్సెలింగ్ వాయిదా పడింది. కాగా, కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కానీ సమస్య పరిష్కారం కావడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

# పోలీసులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్న ప్రభుత్వం




హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:
పోలీస్ కానిస్టేబుల్ లకు జరుగుతున్న శ్రమదోపిడీపై నాడు అసెంబ్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వొచ్చాక ఊసరవెల్లిలా మారి శ్రమదోపిడీ విధానాన్ని అమలు చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు.
టీఎస్ఎస్పీ కానిస్టేబుల్స్ కు 15 రోజులకు ఒకసారి బదులు నెలకు ఒకసారి ఇంటికి వెళ్లేలా లీవ్ మాన్యువల్ మార్చడం దుర్మార్గమని అన్నారు. వారాల పాటు కుటుంబాలకు దూరం చేయడమేనా పోలీసులకు మీరు ఇచ్చిన దసరా, దీపావళి కానుక అని ప్రశ్నించారు. టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లకు నెలకొకసారి లీవు విధానం అమలు చేయకుండా, ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం సివిల్, ఏఆర్ ఇతర విభాగాల పోలీసులకు 15 రోజుల టీఏ ఇచ్చేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చాక ఏడు రోజులకు కుదించిందని తెలిపారు.
వారి పొట్టకొట్టకుండా పాత విధానం ప్రకారమే 15 రోజుల టీఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న టీఏ, ఎస్ఎల్, జిపిఎఫ్ లను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ పెండింగ్ డబ్బులు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే క్లియర్ చేయాని డిమాండ్ చేశారు. సివిల్ పోలీసులు వినియోగించే వాహనాల డీజిల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మండల పోలీసు స్టేషన్ కు రూ.25,000 పట్టణానికి రూ.50,000 హైదరాబాద్‌లో అయితే రూ.75,000 ఇచ్చేవారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వొచ్చినప్పటి నుంచి పోలీస్ స్టేషన్ నిర్వాణ కోసం నిధులు విడుదల చేయడం లేదని ఆరోపించారు. దీంతో పోలీసులు, పోలీస్ స్టేషన్ వెళ్లే ఫిర్యాదుదారులపై భారం పడుతోందని తెలిపారు. ఈ నిధుల విడుదల కోసం సీఐలు ప్రభుత్వం వద్ద పైరవీలు చేసే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి పోలీస్ స్టేషన్ల నిర్వహణ కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి..

హై సెక్యూరిటీ ప్రాంతంగా చెప్పుకునే గచ్చిబౌలిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగినిపై అత్యాచారం జరగడం ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని, కాంగ్రెస్ పాలనలో అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యం అయ్యాయని, నేరాల రేటు గణనీయంగా పెరిగిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.
రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకి క్షీణిస్తున్నా ప్రభుత్వానికి కనీస పట్టింపు లేదని, హెూంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఒక్క నాడు కూడా సమీక్ష చేయడం లేదన్నారు. మహిళా భద్రతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో ఇలాంటి ఘటనలు వరుసగా జరగటం ఆందోళనకరమని అన్నారు అత్యాచార బాధితురాలికి భరోసా కల్పించాలని, నిందితులను గుర్తించి కఠిన శిక్ష పడేలా చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళా భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# వచ్చేనెల నుంచి శుభముహూర్తాలు షురూ



హైదరాబాద్,అక్టోబర్ 15 ప్రజావినికిడి:వచ్చేనెల నుంచి శుభముహూర్తాలు ఉండడంతో వేదపండితులు ముహూర్తాలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే శుభముహూర్తాలతో తెలుగు రాష్ట్రాల్లో శుభకార్యాలు భారీగా జరగనున్నాయి. వచ్చే నెల (నవంబర్) 3వ తేదీ నుంచి శుభ ముహూర్తాలు మొదలై, 20వ తేదీ వరకు నవంబర్ నెలలో మొత్తం 12 శుభముహూర్తాలు ఉన్నట్లుగా వేద పండితులు పేర్కొంటున్నారు. దీపావళి పర్వదినం అయిపోగానే నవంబర్‌లో(కార్తీక మాసం)లో 3వ తేదీ నుంచి ప్రారంభం అవుతుంది. ఈ నేపథ్యంలోనే నవంబర్ 7వ తేదీన ఉదయం, రాత్రి, 8వ తేదీ ఉదయం, 10వ తేదీ ఉదయం, రాత్రి, 13వ తేదీ ఉదయం 14న ఉదయం, 17వ తేదీన ఉదయం, మధ్యాహ్నం, రాత్రి, 20వ తేదీన ఉదయం మంచి ముహూర్తాలు న్నాయని వేదపండితులు పేర్కొంటున్నారు.ఇక డిసెంబర్, జనవరి నెలల్లో శుభముహూర్తాలు ఉన్నాయని పండితులు పేర్కొన్నారు. డిసెంబర్ (మార్గశిరం) నెలలో 4, 5, 6, 11, 20, 25 తేదీల్లో వివాహ బంధాలకు మంచి ముహూర్తాలు ఉన్నాయని, మాఘ మాసంలో భాగంగా వచ్చే ఏడాది జనవరి (మాఘమాసం)లో 31వ తేదీన ఉదయం సమయంలో, రాత్రి రెండు శుభ ముహూర్తాలుండగా ఫిబ్రవరి నెలలో 2, 7 తేదీల్లో ఉదయం, రాత్రి మంచి ముహూర్తాలు ఉన్నాయని, దీంతోపాటు 13వ తేదీన ఉదయం, 14వ తేదీ రాత్రి, 16 వ తేదీన మంచి ముహూర్తాలు న్నాయని పండితులు తెలిపారు. 20వ తేదీన ఉదయం, రాత్రి, 22, 23 తేదీల్లో రెండేసి ముహూర్తాలున్నాయని శుభకార్యాలకు ఇవి అనువైనవని పండితులు పేర్కొంటున్నారు. ఇక ఫాల్గుణంలో మార్చి 2వ తేదీన ఉదయం రెండు, రాత్రి రెండు శుభ ముహూర్తాలుండగా 6వ తేదీన ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో కల్యాణ ఘడియలు ఉన్నాయని పండితులు వెల్లడించారు




# కొత్త సినిమాను ప్రారంభించిన సాయిదుర్గా తేజ్

వైవిధ్యమైన కథలు ఎంచుకునే హీరోల్లో సాయి దుర్గా తేజ్ ఒకరు. 'విరూపాక్ష', 'బ్రో' తర్వాత ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ యంగ్ హీరో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొత్త సినిమాను ప్రకటించారు. ఎస్‌డిటి18 వర్కింగ్ టైటిల్‌తో ఇది తెరకెక్కనుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయం కానున్నారు. 'ధైర్యాన్నే తన కవచంగా, ఆశనే ఆయుధంగా చేసుకున్న ఈ వ్యక్తి అందరికోసం నిలబడతాడు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే' అనే క్యాప్షన్‌తో ఓ వీడియోను విడుదల చేస్తూ చిత్రబృందం సాయి దుర్గా తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.

# సుశాంత్ ఇంటిని కొనేసిన ఆదాశర్మ



బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని నటి అదాశర్మ కొనుగోలు చేసిన తరవాత ఆ ఇంటిని రీమోడలింగ్ చేసి ఇటీవలే కుటుంబంతో సహా అక్కడికి షిఫ్ట్ అయ్యారు. అయితే.. ఆమె పబ్లిసిటీ కోసమే ఇలా చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా వీటిపై అదా స్పందించారు. ఒక నటిగా తనకు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఇలాంటివాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ఆ ఇంటిని ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'మన జీవితంలో చేయాల్సిన పనులు చాలా ఉంటాయి. అభిప్రాయాలు తెలపడానికి మన దేశంలో పూర్తి హక్కు ఉంటుంది. నేను ఈ ఇంటిని కొనుగోలు చేయడంపై కూడా ఎవరి అభిప్రాయాలు వాళ్లు వెల్లడించారు. 'నేను మంచి వ్యక్తిని' అని రుజువు చేసుకోవాల్సిన అవసరం లేదు. నాకు చేయాలనిపించినది నేను చేశా. నా కోసం ఎవరూ మారకూడదని నేను అనుకుంటాను. అదే రూల్ ఇతరులకు వర్తిస్తుంది. వారి కోసం నేను నా పద్ధతిని మార్చుకోను' అని చెప్పారు. ఇక సుశాంత్ ఇంటి గురించి మాట్లాడుతూ.. 'నాకు ఈ ఇల్లు ఎంతో నచ్చింది. మా అమ్మ, అమ్మమ్మతో కలిసి ఇక్కడ ఉంటున్నాను. ఈ ఇంట్లో ఏదో తెలియని శక్తి ఉంది' అని తెలిపారు. గతంలోనూ ఈ ఇంటిపై అదా ఇలాంటి కామెంట్సే చేశారు. సుశాంత్ ఇంటిని చూడగానే తనకు ఎంతో పాజిటివ్‌గా అనిపించిందన్నారు. అందుకే కొన్నట్లు వెల్లడించారు. మొత్తం రీమోడలింగ్ చేశానన్నారు. మొదటి అంతస్తుని గుడిలా మార్చేసినట్లు చెప్పారు. ఒక గదిని మ్యూజిక్ రూమ్‌గా, మరో దాన్ని డ్యాన్స్ స్టూడియోగా చేశానన్నారు. టెర్రస్ మొత్తం గా÷-డ్గ÷న్‌లా మార్చేసినట్లు తెలిపారు. నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14న ఆత్మహత్య చేసుకున్నారు. తన నివాసంలోనే ఉరి వేసుకున్నారు. సినిమాల్లో అవకాశాలు లేకపోవడం, వ్యక్తిగత కారణాల వల్ల మానసిక కుంగుబాటుకు గురి కావడంతోనే ఆయన మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఇప్పుడు అదే ఇంటిని అదా కొనుగోలు చేసి అందులోకి షిఫ్ట్ కావడంతో బాలీవుడ్‌లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.



# ఇడ్లీ కొట్టుతో వస్తోన్న నిత్యా మీనన్

ఎంచుకునే ప్రతి పాత్రలోనూ తన సహజమైన నటనతో సినీప్రియుల్ని మెప్పిస్తుంటుంది అందాల తార నిత్యామేనన్. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్న ఈమె.. తమిళ కథానాయకుడు ధనుష్‌తో కలిసి 'ఇడ్లీ కడై'(ఇడ్లీ కొట్టు) అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. 'కొత్త ప్రకటన.. కొత్త ప్రయాణం... 'ఇడ్లీకడై' అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది నిత్య. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైనట్లు చిత్రవర్గాలు తెలిపాయి. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ధనుష్ తెరకెక్కిస్తున్నారు. డాన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రకాశ్‌రాజ్, షాలినీ పాండే తదితరులు నటిస్తున్నారు. 'తిరు' చిత్రంలో స్నేహితులుగా కనిపించి అభిమానుల్ని అలరించిన ధనుష్, నిత్య.. మరి ఈసారి తెరపై ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తారో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.


# సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా రష్మిక ఎంపిక

ప్రముఖ కథానాయిక రష్మిక మందన్న ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా అగ్రహీరోయిన్ల జాబితాలో వుంది. సినిమాలతో పాటు పలు సామాజిక సేవ కార్యక్రమాల్లోనూ పాల్గొనే ఈ కథానాయికను ఓ అరుదైన గౌరవం వరించింది. కేంద్ర ప్రభుత్వం హోంశాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్టినేషన్ వింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా రష్మికను ఎంపిక చేశారు. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా ద్వారా తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. తనకు ఇలాంటి గౌరవం, బాధ్యతను అప్పజెప్పిన సెంట్రల్ గవర్నమెంట్ హోంశాఖకు రష్మిక తన ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ " కొన్ని నెలల క్రితం నా డీప్ ఫేక్ వీడియో సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యింది. అదొక సైబర్ క్రైమ్. ఆ ఘటన జరిగినప్పటి నుంచి సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించాలని, ఈ నేరాలపై పోరాడాలని నిర్ణయించుకున్నా. నా ప్రయత్నానికి అండగా కేంద్ర ప్రభుత్వ హోంశాఖ నిలిచింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ అంబాసిడర్ గా నాకు బాధ్యతలు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నా. సైబర్ నేరగాళ్లు అనేక పద్ధతుల్లో మనల్ని మోసగించాలని ప్రయత్నిస్తుంటారు. మనం జాగ్రత్తగా ఉండటమే కాదు మనల్ని మనం కాపాడుకోవాలి. ఇలాంటి మోసాలను నివారించాలి. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ అంబాసిడర్ గా సైబర్ క్రైమ్స్ పై మీ అందరికీ అవగాహన కల్పిస్తూనే ఉంటా. అని ఆ వీడియోలో తన స్పందనను తెలియజేశారు రష్మిక.



# గేమ్‌ఛేంజర్‌కు పోటీగా తండేల్ విడుదల

రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు చాలా రోజుల క్రితమే ప్రకటించగా.. తండేల్ విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయంటూ మరో వార్త తెరపైకి వచ్చింది. తాజాగా తండేల్ సంక్రాంతి బరిలో నిలువబోతుందన్న అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న గేమ్ ఛేంజర్ 2025 జనవరి 10న విడుదల కానుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద గేమ్ ఛేంజర్‌తో పోటీ పడటం ఖాయమైపోయినట్టే. మరి తండేల్ రిలీజ్‌పై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. తండేల్‌లో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయి సత్య పాత్రలో నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుథ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడం విశేషం. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు.



# ముత్యంలా మెరిసిన మాజీ మిస్ వరల్డ్!

మాజీ మిస్ వరల్డ్..మిస్ ఇండియా మానుషీ చిల్లర్ ఇన్ స్టా సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఫ్యాషన్ ఎంపికల్లో తానో బ్రాండ్ బ్యూటీ. ఎప్పటికప్పుడు తనదైన మార్క్ అప్పిరియన్స్ తో అలరించడం మానుషీ ప్రత్యేకత. మోడలింగ్ లో ఆరితేరిన బ్యూటీ కావడంతో నలుగురిలో మరింత స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. తాజాగా అమ్మడు లాక్మే ఫ్యాషన్ వీక్ లో మరోసారి తనలో బ్యూటీతో మతిపోగొట్టింది. అమ్మడు షోని లైవ్ లో వీక్షిస్తున్న వారంతా? అలా కళ్లర్పకుండా వీక్షించి ఉంటారు. అంతటి బ్యూటీతో మానుషీ అలరిస్తుంది. డార్క్ గ్రీన్ అండ్ పింక్ కాబినేషన్ డిజైన్ లో అమ్మడు మెరుపులా మెరిసింది. పాల నురుగల శరీర సౌందర్యంపై అందమైన డిజైనర్ లో మరింత అందంగా హైలైట్ అయింది. చేతి మణికట్టుకు పింక్ కాంబినేషన్ ..కాలికి ధరించి హై హీల్స్ అదే రంగులో హైలైట్ చేసింది. పెదాలపై అందమైన నవ్వు షేస్ కి మరింత బ్యూటీని జోడించింది. ర్యాంప్ పై వాక్ చేస్తూ చివరి క్షణాన.. రెండు చేతులు హిప్ పై పెట్టుకుని వయ్యారంగా కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.నెటి జనులు తమదైన శైలిలో కామెంట్లు గుప్పిస్తున్నారు. బ్యూటీఫుల్ స్మైల్ అండ్ క్యూట్ ఏంజిల్ అంటూ పొగిడేస్తున్నారు. ఇక మానుషీ కెరీర్ సంగతి తె లిసిందే. డెబ్యూ 'సామ్రాట్ పృధ్వీరాజ్' ఆశించిన ఫలితా న్నివ్వలేదు. అటుపై నటించిన 'గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ' కూడా నిరాశనమే మిగిల్చింది. టాలీవుడ్ వెంచర్ 'ఆపరేషన్ వాలెంటైన్' అదే వరుసలో నిలిచింది. ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ సక్సెస్ అవ్వలేదు. ఇటీవల రిలీజ్ అయిన 'బడే మియాన్ చోటే మియాన్' కూడా డిజాస్టర్ నే నమోదు చేసింది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613